ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 20-01-2026 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బీజేపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబిన్ ఆ పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు.

2. గ్రంధాలయాలు సామాజిక మార్పుకు సాధనాలని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

3. 83 భాగస్వామ్య దేశాల రాయబారులు , హైకమిషనర్లతో కేంద్ర మత్స్యశాఖ న్యూఢిల్లీలో రేపు రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనుంది.

4. మహిళా ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో భాగంగా ఈ సాయంత్రం ఏడున్నర గంటలకు ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ జట్లు తలపడనున్నాయి.

**REV BJP NEW PREZ**

బీజేపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబిన్ ఆ పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. పార్టీ జాతీయ రిటర్నింగ్ అధికారి డాక్టర్ కె. లక్ష్మణ్ ఈరోజు న్యూఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'సంగఠన్ పర్వ్ ' కార్యక్రమంలో ఆయనకు ఎన్నికల ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు కేంద్ర మంత్రులు అమిత్ షా , రాజ్ నాథ్ సింగ్ , జేపీ నడ్డా , నితిన్ గడ్కరీ ఆయనను సన్మానించారు. ఈ

సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ... ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అయిన బీజేపీకి జాతీయ అధ్యక్షుడిగా నియమితులైన నితిన్ నబిన్‌ను అభినందించారు. నబిన్ దేశంలో చోటు చేసుకున్న ప్రధాన ఆర్థిక , సామాజిక, సాంకేతిక మార్పులను ప్రత్యక్షంగా చూసిన తరానికి చెందుతారని అన్నారు. నబిన్ వద్ద ఉన్న యువశక్తి , సంస్థాగత పనుల్లో ఉన్న అపార అనుభవం పార్టీలోని ప్రతి కార్యకర్తకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. బీజేపీపై ప్రజలకున్న నమ్మకం గురించి ప్రస్తావిస్తూ ... గత 11 ఏళ్లలో ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంలో పార్టీ విజయం సాధించిందన్నారు. పార్టీ నాయకత్వం ప్రజా సేవ, దేశ సేవ అనే భావనతో సంస్థను ముందుకు నడిపిస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడమే పార్టీకి ఎప్పుడూ అత్యున్నత ప్రాధాన్యత అని అన్నారు. అధ్యక్షులు మారినప్పటికి పార్టీ ఆదర్శాలు మారవని ఈ సందర్భంగా నరేంద్రమోదీ స్పష్టం చేశారు.

బైట్ .. **S/B-PM MODI-BJP CULTURE**

NSD

**VP INAUGURATION**

ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఈరోజు న్యూఢిల్లీలో మహాదేవ్ దేశాయ్ లైబ్రరీ విస్తరణ విభాగాన్ని ప్రారంభించడంతో పాటు 'ఏజ్ ఆఫ్ ఎన్లైటెన్‌మెంట్ - మహాత్మా గాంధీస్ విజన్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఢిల్లీ లోని గాంధీ ఆశ్రమంలో ఉన్న హరిజన్ సేవక్ సంఘ్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ పుస్తకాన్ని విడుదల చేశారు. 1930, 1940వ దశకాల్లో ఢిల్లీ పర్యటనల సమయంలో మహాత్మా గాంధీ , కస్తూర్బా గాంధీ నివసించిన ఆశ్రమంలోని కస్తూర్బా మ్యూజియంను కూడా రాధాకృష్ణన్ సందర్శించారు. ఈ గ్రంథాలయాలు సామాజిక మార్పుకు సాధనాలని ఉపరాష్ట్రపతి సామాజిక మాధ్యమం వేదికగా పేర్కొన్నారు.

NSD

**FISHARIES CONFERENCE**

83 భాగస్వామ్య దేశాల రాయబారులు , హైకమిషనర్లతో కేంద్ర మత్స్యశాఖ న్యూఢిల్లీలో రేపు రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనుంది. మత్స్య , పశుసంవర్ధక, పాడిపరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుంది. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని

బలోపేతం చేయడం , సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల ప్రోత్సాహం , అంతర్జాతీయ మార్కెట్ అనుసంధానాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యాలుగా ఈ సమావేశం జరుగుతుంది. ఆసియా, ఆఫ్రికా, యూరప్, ఉత్తర అమెరికా , ఓషియానియా, లాటిన్ అమెరికా , కరేబియన్ ప్రాంతాలకు చెందిన భాగస్వామ్య దేశాల రాయబారులు , హైకమిషనర్ల భాగస్వామ్యంతో ప్రభుత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తోందని మత్స్య , పశుసంవర్ధక, పాడిపరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**AP-CM-DAVOS**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో ఆహార భద్రత , లాజిస్టిక్స్, ఓడరేవు ఆధారిత పరిశ్రమలు, పునరుత్పాదక ఇంధనం, పట్టణాభివృద్ధి, పర్యాటక రంగం, మౌలిక సదుపాయాల రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాలను గురించి చంద్రబాబు నాయుడు తెలియచేశారు. ఆంధ్రప్రదేశ్ - యూఏఈ మధ్య ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ చర్చలు సాగాయి.

NSD

**MAHA - WORLD ECONOMIC FORUM**

దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సు మొదటి రోజు మహారాష్ట్ర ప్రభుత్వం 14 కోట్ల 50 లక్షల రూపాయల విలువైన 19 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ ఉదయ్ సమంత్ సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి. గ్రీన్ ఎనర్జీ , ఫుడ్ ప్రాసెసింగ్ , స్టీల్ తయారీ , ఐటీ-ఐటీఈఎస్ ( IT-ITES), డేటా సెంటర్లు , ఈవీ-ఆటోమొబైల్, షిప్ బిల్డింగ్ , డిజిటల్ మౌలిక సదుపాయాల రంగాల అభివృద్ధి కోసం ఈ పెట్టుబడులను ఉపయోగిస్తారు. వీటి ద్వారా సుమారు 15 లక్షల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. రాబోయే రెండు రోజుల్లో ఆర్టిఫిషియల్

ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ , ఫిన్‌టెక్, లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో మరిన్ని అవగాహన ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది.

NSD

**PM-PRAGATHI- BEMBLA ప్రాజెక్టు:**

ప్రధానమంత్రి flagship వేదిక - PRAGATI, ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ లో సకారాత్మక ఫలితాలు సాధించింది. 2015లో ప్రారంభించినప్పటి నుంచి , కీలక మౌలిక సదుపాయాలు , ప్రాజెక్టుల పర్యవేక్షణతో ప్రగతి, - పాలన స్వరూపాన్ని మార్చేసింది. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు, మంత్రిత్వ శాఖలను ఒకే డిజిటల్ ఇంటర్‌ఫేస్‌లోకి తెస్తోంది. నిర్ణయాలను వేగవంతం చేసి , ప్రాజెక్టుల అమలులో జాప్యాన్ని , సమస్యలను పరిష్కరించటంతో మరింత జవాబుదారీతనానికి దోహదపడుతోంది. ప్రగతి - ప్రత్యేక సీరీస్ లో ఈరోజు మహారాష్ట్రలోని Bembla నీటి పారుదల ప్రాజెక్టును పరిశీలిద్దాం:

**V/C**

ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన కింద బెంబ్లా నీటిపారుదల ప్రాజెక్ట్ ను మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో చేపట్టారు. స్థానికంగా పలు తహశీల్‌లలో సేద్యపు విస్తీర్ణాన్ని పెంచి , చాలా కాలంగా ఉన్న నీటి కటకట పరిష్కరించి, కరువు పీడిత ప్రాంతంలో వ్యవసాయ ఉత్పాదకతను పెంచే ఉద్దేశ్యంతో యావత్మల్ జిల్లాలో , బెంబ్లా నది మీద 2007 లో 2 వేల 685 కోట్ల రూపాయిల ఖర్చుతో ఈప్రాజెక్టును చేపట్టారు. ప్రాజెక్టు నిర్మాణం బాగానే జరిగినా , ప్రాజెక్టు నిర్వహణలో అనేక సవాళ్ళు ఎదురయ్యాయి. ఆశించిన ప్రయోజనాలు ప్రజలకు అందటంలో జాప్యం జరిగింది. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యత దృష్ట్యా , PRAGATI యంత్రాంగం కింద ఈ ప్రాజెక్ట్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2023 అక్టోబర్లో సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను సమన్వయంతో, సమయానుకూలంగా పరిష్కరించడానికి సంబంధిత శాఖలకు మహారాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణను వేగవంతం చేసి , మెరుగైన ప్రణాళిక- వనరుల సమీకరణతో మిగిలిపోయిన కెనాల్ లైనింగ్ పనులను పూర్తి చేయడానికి అడ్డంకులను తొలగించటానికి మార్గం సుగమం అయింది. దీంతో , రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయి

పర్యవేక్షణను ముమ్మరం చేసి , పనులను వేగవంతం చేయదాంతో బెంబ్లా ప్రాజెక్టును గత ఏడాది జూన్ లో ప్రారంభించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పనులు నిర్దిష్ట కలపరిమితితో పరిష్కారం అయి, ప్రభుత్వ పెట్టుబడులు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష ప్రయోజనాలుగా మారాయి.

**---MSL**

**POSTS ATM REVAMPS**

తపాలా శాఖ దేశవ్యాప్తంగా 887 ఏటీఎం లను పునరుద్ధరించింది. ఈ ఏటీఎంల ద్వారా వినియోగదారులు నగదును ఉపసంహరించుకోవడం, ఖాతా నిల్వలను తనిఖీ చేయడం వంటి ప్రాథమిక బ్యాంకింగ్ లావాదేవీలను సులభంగా నిర్వహించుకోవచ్చని కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ తెలిపింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, సరైన బ్యాంకింగ్ సదుపాయాలు లేని ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఈ చర్య ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

NSD

**JK TERRORISTS**

జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లా లో ఉగ్రవాదుల కోసం చేపట్టిన భారీ గాలింపు చర్యలు ఈరోజు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ క్రమంలో విచారణ కోసం పలువురు వ్యక్తులను భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. ఉగ్రవాదులకు భారీ మొత్తంలో రేషన్ , ఇతర నిత్యావసర వస్తువులను సమకూర్చడంలో సహాయపడిన స్థానిక నెట్‌వర్క్ ను గుర్తించేందుకు భద్రతా దళాలు ప్రయత్నిస్తున్నాయి. ఆకాశవాణి జమ్మూ ప్రతినిధి నివేదిక ప్రకారం.. ఆదివారం ఛత్రూ బెల్ట్ లోని మంద్రా - సింగ్‌పోరా సమీపంలో ఉన్న సోనార్ గ్రామంలో ఈ ఆపరేషన్ ప్రారంభమైంది. అక్కడ జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక పారాట్రూపర్ మరణించగా , మరో ఏడుగురు గాయపడ్డారు. దాడి అనంతరం ఉగ్రవాదులు అటవీ ప్రాంతంలోకి పారిపోయినప్పటికీ, భారీగా నిత్యావసరాలు నిల్వ ఉంచిన వారి రహస్య స్థావరాన్ని భద్రతా దళాలు ధ్వంసం చేశాయి.

NSD

**EVE CRICKET WPL**

మహిళా ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో భాగంగా ఈ సాయంత్రం ఏడున్నర గంటలకు వడోదరలోని బీసీఏ స్టేడియంలో జరిగే లీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ , ముంబై ఇండియన్స్ జట్లు తలపడనున్నాయి. నిన్న రాత్రి జరిగిన మొదటి మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు, గుజరాత్ జెయింట్స్‌పై 61 పరుగుల తేడాతో విజయం సాధించింది.

NSD

**AIIMS ROBOTIC SURGERY**

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( AIIMS) గత 13 నెలల్లో సర్జికల్ డిసిప్లిన్ విభాగం వెయ్యికి పైగా రోబోటిక్ సర్జరీలు పూర్తి చేసినట్లు వెల్లడించింది. దేశంలోని శస్త్రచికిత్స రంగంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొంది. ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో సర్జికల్ డిసిప్లిన్ విభాగం అధిపతి ప్రొఫెసర్ సునీల్ చుంబర్ మాట్లాడుతూ... సంప్రదాయ శస్త్రచికిత్సలతో పోలిస్తే రోబోటిక్ సర్జరీ వల్ల శస్త్రచికిత్స అనంతరం రోగులకు కలిగే నొప్పి 50 శాతం తగ్గిందని తెలిపారు. రెసిడెంట్ డాక్టర్లు తమ శిక్షణ కాలంలోనే రోబోటిక్ సర్జరీలో అనుభవం పొందేందుకు తగిన అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు.

NSD

**REV BJP NEW PREZ**

BJP working president Nitin Nabin has been elected as the new national president of the party. Party's National Returning Officer Dr. K Laxman today announced Mr Nabin's appointment as the party president and handed him over the certificate of election on Sangathan Parv at the BJP headquarters in New Delhi. Mr Nabin was felicitated by Senior BJP leader and Prime Minister Narendra Modi and Union Ministers Amit Shah, Rajnath Singh, JP Nadda and Nitin Gadkari. Speaking on the occasion, Prime Minister Narendra Modi congratulated Mr Nabin on being appointed as the national president of BJP, terming it the largest party in the world. Mr Modi said that Mr Nabin will carry forward the legacy of the BJP. He underlined that the newly appointed BJP national president belongs to the generation that has witnessed major economic, social, and technological transformations in the country. The Prime Minister also underscored that Mr Nabin possesses youthful energy and extensive experience in organisational work that will be very beneficial for every worker of the party.

**(S/B-MODI)**

Prime Minister Modi also emphasized that for the past several months, from the smallest unit of the organisation to the election of the national president, the entire

process has been carried out in a completely democratic manner. He added that the party's leadership is guided by tradition, enriched by experience, and advances the organisation with a spirit of public service and national service. He said that the grand event of the Sangathan Parv symbolizes the BJP's democratic faith, organizational discipline, and worker-centric approach.

**(S/B-MODI)**

Mr Modi also highlighted that people's trust in the BJP has continuously strengthened. He added that in the last 11 years, the party has had a remarkable journey of earning public trust. The Prime Minister underlined that service to the people has always been party's topmost priority.

**(S/B-MODI)**

Union Minister JP Nadda also hailed Mr Nabin's election and termed it as a historic occasion. Mr Nadda stated that Mr Nabin is mature in his ideological background having served as an MLA five times at a very young age and also serving an MLA currently. He added that a young, energetic, talented personality has taken up the responsibility as the National President.

**(BYTE- NADDA https://x.com/i/broadcasts/1rmxPvgPZwdGN)**

**VP- INAUGURATION**

Vice President CP Radhakrishnan today inaugurated the Mahadev Desai Library Extension and released the book Age of Enlightenment: Mahatma Gandhi's Vision in New Delhi. The Vice President released this book while visiting the Harijan Sevak Sangh at the Gandhi Ashram in National Capital. Mr Radhakrishnan also visited the Kasturba Museum located within the Ashram, where Mahatma Gandhi and Kasturba Gandhi stayed during their visits to Delhi in the 1930s and 1940s. In a social media post, Mr Radhakrishnan said libraries are instruments of social transformation. He added that knowledge shapes character, conscience and social responsibility. The Vice President also lauded the Harijan Sevak Sangh for its enduring service to society.

**FISHERIES- CONFERENCE**

The Department of Fisheries will organise a round table conference with Ambassadors and High Commissioners from 83 partner countries in New Delhi tomorrow. The conference will be chaired by Fisheries, Animal Husbandry and Dairying Minister Rajiv Ranjan Singh. The conference aims to strengthen bilateral trade, seafood export promotion and international market linkages. The Ministry of Fisheries, Animal Husbandry and Dairying said that the Government is convening this conference with participation from Ambassadors and High Commissioners from partner countries across Asia, Africa, Europe, North America, Oceania, and Latin America and the Caribbean. It

said that the conference serves as a key platform to enable structured dialogue on seafood trade, market access, regulatory cooperation, and emerging opportunities for deepening bilateral and multilateral partnerships. Besides, the deliberations will focus on promoting sustainable, traceable and value-added seafood trade, while identifying avenues for investment, joint ventures, technology transfer and capacity building.

**AP-CM DAVOS**

Andhra Pradesh Chief Minister N Chandrababu Naidu met UAE Minister of Economy and Tourism Abdullah bin Touq Al Marri at the World Economic Forum summit in Davos today. During the meeting, Mr. Naidu outlined investment opportunities in food security, logistics, port-based industries, renewable energy, urban development, tourism and infrastructure. The talks focused on strengthening economic ties between Andhra Pradesh and the UAE. Al Marri agreed to work with Andhra Pradesh in the food processing sector through the Dubai Food Cluster. The two sides discussed a proposal by the Sharaf Group to set up a multi-modal logistics park in Andhra Pradesh.

The Chief Minister discussed developing large port terminals and logistics infrastructure with DP World. He also spoke about setting up a floating storage and re-gasification unit through ADNOC. The Chief Minister said a strategic partnership with the UAE would boost industries, jobs, and exports in Andhra Pradesh. Mr. Al Marri assured full support from the UAE government and leading companies.

**MAHA.-WORLD ECONOMIC FORUM**

Maharashtra has signed 19 Memorandums of Understanding - MoUs, worth an unprecedented 14.50 lakh crore rupees on the very first day of the World Economic Forum, being held at Davos. The MoUs were signed in the presence of Chief Minister Devendra Fadnavis and state Industries Minister Dr. Uday Samant, reinforcing Mr. Fadnavis' assertion that Maharashtra is the Gateway of India for industry and investment. According to an official statement, these investments span across green energy, food processing, steel manufacturing, IT-ITES, data centres, EV-automobile, shipbuilding and digital infrastructure sectors and will lead to creation of 15 lakh job opportunities. Over the next two days in Davos, MoUs are expected in sectors such as Artificial Intelligence, Quantum Computing, Digital Infrastructure, FinTech, Logistics, Infrastructure, Shipbuilding, EVs and Renewable Energy.

**DAY LEH - KHELO INDIA**

The sixth edition of Khelo India Winter Games has started in Leh city of Ladakh. Lieutenant Governor Kavinder Gupta inaugurated the event. Players from 21 States and Union Territories will compete in Ice Sporting Events-Hockey and Skating.

Figure Skating, an Olympic Sport, has been introduced from this edition in addition to the existing speed skating and short track Skating. Ice Hockey events will be held at NDS Ice Hockey Stadium and Ice Hockey Rink of Ladakh Scout Regimental Centre in Phyang while Guphuk Frozen Pond has been selected for Ice Skating events.

**GAURAV EP-I 20.01.2026**

**POSTS- ATM REVAMPS**

Department of Posts has revamped its ATM infrastructure with activation of 887 ATMs across the country. The Communications Ministry informed that through these ATMs, customers can conveniently withdraw cash, check account balances, and carry out other basic banking transactions. It added that this initiative is especially beneficial for people living in rural, and underserved areas. The ministry added it also supports the Government's vision of ensuring financial inclusion through digital transformation. It also said this step helps towards making banking services more accessible, user friendly and banking services close to their homes.

**<><>BHANU/ADITYA/1610 HRS**

**GAURAV EP-I 20.01.2026**

**AIIMS - ROBOTIC SURGERY**

All India Institute of Medical Sciences AIIMS New Delhi has said that in the last 13 months, the Department of Surgical Disciplines at the institute has performed more than one thousand robotic surgeries, marking a significant advancement in surgical care in the country. Addressing a press conference today, the Head of the Department of Surgical Disciplines, Professor Sunil Chumber said robotic surgery has led to a 50 per cent reduction in post-operative pain compared to traditional open surgeries. He added that patients undergoing robotic procedures also experienced 30 per cent shorter hospital stays, resulting in reduced healthcare costs. According to him, there has also been a 40 per cent reduction in surgical site infections due to the use of minimal incisions. Talking exclusively to Akashvani, Professor Chumber underscored AIIMS' commitment to enhancing patient care. He said that robotic surgery enables surgeons to carry out complex procedures with unmatched precision and accuracy, while also ensuring that the institution keeps pace with global advancements in medical technology.

Meanwhile, Professor Chumber said that the successful installation of the robotic surgical system has opened new avenues for training young doctors. He said that resident doctors are getting ample opportunities to receive hands-on training in robotic surgery during their residency period. He added that the postgraduate training curriculum in robotic surgery at AIIMS is on par with that of renowned medical institutes across the world.

**Byte - Professor Sunil Chumber, GNR Mail**

**<><>ANUPAM/NITIKA/1711 HRS**

**GAURAV: MEENU EP- 20.01.2026**

**J&K- TERRORIST**

In Jammu and Kashmir, several persons were detained for questioning as a massive search operation to flush out terrorists entered the third day in the upper reaches of Kishtwar district today. Security forces are trying to identify the overground workers who assisted the terrorists in procuring and transporting large quantities of rations and other supplies, which were enough to provide sustenance for at least four persons during the winter months. Akashvani Jammu Correspondent reports that the operation was launched in Sonnar village near Mandral-Singhpora in the Chatroo belt on Sunday, leading to a gunfight that left one paratrooper dead and seven others injured, primarily due to splinter injuries caused by a sudden grenade attack from the hiding terrorists. The terrorists escaped deep into the forest area, but their well-fortified hideout, packed with a large quantity of winter stock was busted. Meanwhile, a solemn wreath-laying ceremony was held in Jammu in the morning today to pay tributes to the slain Special Force Commando, Havildar Gajendra Singh and later, the mortal remains of the deceased were dispatched to his hometown in Uttarakhand for the last rites.

**EVE CRICKET -WPL**

In the Women's Premier League, WPL Cricket, Delhi Capitals will take on Mumbai Indians in a league match at BCA Stadium in Vadodara at 7:30 this evening. Royal Challengers Bengaluru defeated Gujarat Giants by 61 runs last night in the first clash of the Vadodara leg of WPL 2026, which is being held in a two-city format. After completing the Navi Mumbai leg of the tournament, all five teams have relocated to Gujarat for the second half of the competition.

**<><><> PARAS/NET/1626**